ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.08.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఈరోజు ఢిల్లీలో ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్ లో సెప్టెంబర్ 18న మూడు దశల్లో పోలింగ్ జరగనుండగా, హర్యానాలో ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి.
2. కోల్ కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెతో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది . వైద్యులపై దాడి జరిగిన ఆరు గంటల్లోపే సంస్థ ప్రతినిధులు FIR నమోదు చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
3. బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పిస్తామని బంగ్లాదేశ్ ప్రభుత్వ సలహాదారు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హామీ ఇచ్చారు.
4. 70వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రకటించింది. రిషభ్ శెట్టి ఉత్తమ నటుడి పురస్కారం గెలుచుకోగా నిత్యా మీనన్ , మానసీ పరేఖ్ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్నారు. కార్తికేయ-2 ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది.

**REV CEC- ASSEMBLY POLL EARLY**

జమ్మూ కాశ్మీర్ , హర్యానా శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఈరోజు ఢిల్లీలో ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్ లో సెప్టెంబర్ 18 మొదలుకొని మూడు దశల్లో పోలింగ్ జరగనుండగా హర్యానాలో అక్టోబర్ 1న ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి. రెండు రాష్ట్రాలకు కలిపి అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల ప్రకటనతో రెండు రాష్ట్రాల్లోనూ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. జమ్మూకాశ్మీర్ లో సెప్టెంబర్ 18న మొదటి విడత జరగనుండగా సెప్టెంబర్ 25న రెండో విడత , అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ జరగనుంది. 90 శాసన సభ స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ లో మొత్తం 87 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికలను నిష్పాక్షికంగా జరపాలని జిల్లా ఎన్నికల అధికారులకు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసినట్లు CEC చెప్పారు. **NSD**

**REV. DOCTOR'S STRIKE**

కోల్ కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనను ఖండిస్తూ వివిధ వైద్య సంఘాలు దేశ వ్యాప్తంగా జరుపుతున్న సమ్మెతో పలు నగరాల్లో వైద్య సేవలకు ఆటంకం ఏర్పడింది. పాట్నాలో పాట్నా వైద్య కళాశాల, ఆసుపత్రి , నలంద వైద్య కళాశాల , ఆసుపత్రిలోని రెసిడెంట్ డాక్టర్లు ఈరోజు నిరవధిక సమ్మెకు దిగారు. అమృత్ సర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని రెసిడెంట్ డాక్టర్ల సంఘం అత్యవసరం కాని అన్ని సేవలనూ నిలిపివేసింది. గురు నానక్ దేవ్ హాస్పిటల్ వద్ద వైద్యులు ధర్నాలు , నిరసన ప్రదర్శనలు చేపట్టారు. మహారాష్ట్రలోనూ వైద్యుల సమ్మె కొనసాగుతోంది. ముంబై లోని ఆజాద్ మైదాన్ లో ఈ సాయంత్రం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాగా, భారతీయ వైద్య సంఘం రేపటి నుంచి దేశ వ్యాప్తంగా 24 గంటల పాటు బంద్ ప్రకటించింది. అత్యవసర సేవలను ఈ బంద్ నుంచి మినహాయించింది.

**NSD**

**REV DGHS-LETTER**

మరోవైపు వైద్యులపై హింసాత్మక దాడులు జరిగిన పక్షంలో ఘటన జరిగిన ఆరు గంటల్లోపు సంస్థాగత FIR నమోదు చేయాల్సిన బాధ్యత ఆ సంస్థ అధిపతిదేనని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య సేవల డైరెక్టర్ జనరల్ అతుల్ గోయల్ కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల అధిపతికి ఈ మేరకు ఒక లేఖ రాశారు. కోల్ కతాలో మహిళా డాక్టర్ హత్య, అందుకు నిరసనగా వైద్యులు చేపట్టిన నిరసన ప్రదర్శనల నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువెడ్డాయి.

**NSD**

**MODI – BANGLADESH**

బంగ్లాదేశ్ లో నివసిస్తున్న హిందువులు , ఇతర మైనారిటీల భద్రతకు భరోసా కల్పిస్తున్నట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనుస్ తెలిపారు. ఈమేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి టెలిఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు తాజా పరిణామాలపై చర్చ లు జరిపారు. ప్రజాస్వామ్య బద్ధమైన , సుస్థిరమైన,

శాంతియుతమైన బంగ్లాదేశ్ ఏర్పాటుకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## NSD

**VICE PREZ:**

ఉప రాష్ట్రపతి జగదీప్ దన్క్ డ్ ఈరోజు హైదరాబాద్ చేరుకు ని, రంగారెడ్డి జిల్లా, నందిగామ మండలం, చేగూరులో ఉన్న కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ధన్కడ్ ఈరోజు ఇక్కడే బస చే స్తారు. శ్రీ రామ్ చంద్ర మిషన్ అధ్యక్షుడు కమ్లేష్ డి. పటేల్ తో కలిసి ఉప రాష్ట్రపతి ధ్యానం చే స్తారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి దంపతులకు ఘన స్వాగతం లభించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ లు స్వాగతం పలికారు.

PTC, RR

## VP-INDUCTION PROGRAM

సాంస్కృతిక, వారసత్వ సంపద కారణంగా మన దేశం మేధో సంపత్తికి ఆలవాలంగా మారిందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ లా యూనివర్సిటీలో జరిగిన LL.M, IP Law, మేనేజ్ మెంట్ సంయుక్త మాస్టర్స్ తొలి బ్యాచ్ స్వాగత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ మేధో సంపత్తికి వేదాలు విశిష్ట ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు.

## NSD

**ISRO SATELLITE:**

భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ- ఇస్రో ఈరోజు ఉదయం శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి చిన్న ఉపగ్రహ ప్రయోగ వాహనం SSLV D3 ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం EOS-08 ఉపగ్రహన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రయోగించింది. ఇదే వాహక నౌక ద్వారా చెన్నై లోని స్పేస్ రిక్షా SR- జీరో కు చెందిన అతి చిన్న శాటిలైట్ ను కూడా ప్రయోగించారు. ఈ మూడవ SSLV

ప్రయోగం ద్వారా భారత్ మరొకసారి సూక్ష్మ, అతిసూక్ష్మ, చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించగలదని నిరూపించుకుంది.

**NSD**

**ISRO:**
ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ సోమ్ నాథ్ మీడియాతో మాట్లాడుతూ... మొట్టమొదటి మానవరహిత గగన్ యాన్ మిషన్ ఈ సంవత్సరాంతానికి ప్రయోగిస్తామని తెలిపారు. రాకెట్ విడి భాగాలు సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నాయని, వీటన్నింటిని కలిపి ప్రయోగానికి త్వరలో సిద్ధం చేస్తామని తెలిపారు. మానవ అంతరిక్ష ప్రయోగాలలో వ్యోమగాములను రేడియేషన్, కాస్మిక్ కిరణాల నుంచి రక్షించేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుంది.

**NSD**

## PM – ISRO

SSLV-D3 లాంచ్ వెహికిల్ ని విజయవంతంగా ప్రయోగించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ - ISRO శాస్త్రవేత్తలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది అభినందించారు. భారత్ కు ఒక కొత్త లాంచ్ వెహికిల్ ఉండడం అత్యంత ఆనందదాయకమైన విషయమని మోది సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో నిర్మితమైన SSLV- అంతరిక్ష మిషన్లలో కీలక పాత్ర పోషిస్తుందని , ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహకరంగా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## NSD

## EVE. NATIONAL FILM AWARDS

2022 సంవత్సరానికిగాను 70వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఈరోజు ఢిల్లీలో ప్రకటించింది. 'కాంతారా' చిత్రంలోని నటనకుగాను రిషభ్ శెట్టి ఉత్తమ నటుడి పురస్కారం గెలుచుకున్నారు. తమిళ చిత్రం తిరుచిత్రాంబళంలో నటించిన నిత్యా మీనన్ , గుజరాతీ చిత్రం కచ్ ఎక్స్ ప్రెస్ లో నటించిన మానసీ పరేఖ్ ఉత్తమ నటి పురస్కారానికి సంయుక్తంగా ఎంపికయ్యారు. మలయాళ సినిమా 'ఆట్టం' ఉత్తమ చలన చిత్రంగా ఎంపిక కాగా , నాన్ ఫీచర్ కేటగిరీలో 'ఆయినా' అవార్డు గెలుచుకుంది. 'ఊంచాయీ' చిత్రానికి గాను సూరజ్ బర్జాత్యా ఉత్తమ దర్శకుడి పురస్కారం సాధించారు. ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా కాంతార ఎంపికైంది. కార్తికేయ2 ఉత్తమ తెలుగు

చిత్రంగా ఎంపిక కాగా ఉత్తమ  హిందీ చిత్రంగా గుల్ మొహర్ అవార్డు గెలుచుకుంది. ఉత్తమ కన్నడ చిత్రంగా  KGF-2,  తమిళ చిత్రంగా పొన్నియన్ సెల్వన్1 పురస్కారాలు సాధించాయి.  ఉత్తమ గాయకుడిగా అర్జీత్ సింగ్, ఉత్తమ గాయనిగా బాంబే జయశ్రీ ఎంపికయ్యారు.

**NSD**

**SONOWAL - MANU BHAKER**

2024- పారిస్ ఒలంపిక్స్ లో  రెండు కాంస్య పతకాలు సాధించిన  షూటర్ మను భాకర్ ని కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జల రవాణా మంత్రి సర్బానంద సోనోవాల్ ఢిల్లీలో సత్కరించారు. ఆయన మనుకి పది లక్షల రూపాయల చెక్కును బహూకరించారు. మను భాకర్ సామర్ధ్యం , పట్టుదల , అంకితభావమున్న క్రీడాకారిణి అని మంత్రి కొనియాడారు. భవిష్యత్తులో దేశం కోసం ఆమె మరిన్ని పతకాలు సాధించాలని సోనోవాల్ ఆకాంక్షించారు.

**NSD**

**PADMA-NOMINATIONS**

2025 సంవత్సరానికి  గాను పద్మ అవార్డుల నామినేషన్ల ప్రక్రియ వచ్చే నెల 15 వరకు కొనసాగుతుంది. ఆసక్తి గల వారు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ అయిన awards.gov.inలో నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని ప్రభుత్వ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

**NSD**

**AUS-MPOX**

మంకీ పాక్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఆస్ట్రేలియా వైద్య అధికారులు ప్రజలకు ఈరోజు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు  MPOX లక్షణాలు తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని న్యూసౌత్ వేల్స్ అధికారులు సూచించారు. ఈ ప్రాంతంలో గత జూన్ నుంచి 93  mpox కేసులు నమోదయ్యాయి. అటు చెక్ రిపబ్లిక్ లోనూ వైద్య శాఖ  mpox టీకాలు వేయించుకోవాల్సిందిగా ప్రజలకు సూచించింది. కాంగోలో ఈ వ్యాధి విస్తరిస్తుండడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుధవారం అంతర్జాతీయ స్థాయిలో వైద్యపరమైన అత్యవసర స్థితిని ప్రకటించింది.

**NSD**

**GAURAV EP-I 16.08.2024**

**REV MODI - BANGLADESH**

Chief Adviser of the interim government of Bangladesh, Muhammad Yunus, has assured the protection, safety, and security of Hindus and all minorities in his country. Prime Minister Narendra Modi today received a telephone call from Professor Muhammad Yunus. During the talks, they exchanged views on the prevailing situation. Mr. Modi reiterated India's support for a democratic, stable, peaceful, and progressive Bangladesh. He emphasized India's commitment to supporting the people of Bangladesh through various development initiatives. Prime Minister Modi also underlined the importance of ensuring the safety and protection of Hindus and all other minority communities in Bangladesh. The two leaders also discussed ways to take the bilateral relationship forward in line with the respective national priorities.

**<><>DIPENDRA/1728 HRS**

**PKM DP-I 16.08.2024**

**SONOWAL - MANU BHAKER**

Ports, Shipping and Waterways Minister, Sarbananda Sonowal today felicitated Paris Olympics 2024 bronze medalist shooter Manu Bhaker in New Delhi. He also presented a cheque of 10 lakh rupees to Manu Bhaker. Talking to reporters, Mr Sonowal said, Manu Bhaker has the ability, dedication and commitment. He expressed hope that in the near future she will win many more medals for the country.

**PKM : SAPNA DP-I 16.08.2024**

**REV. DOCTOR'S STRIKE**

Medical services are hit at several cities across the county following the continuing strike by various medical associations to protest against the rape and murder of a trainee post graduate doctor in Kolkata. In Patna, Resident doctors of Patna Medical College and Hospital (PMCH) and Nalanda Medical College and Hospital went on an indefinite strike today. In Amritsar, the resident doctors association in the government medical college announced suspension of all non essential services. Doctors are staging protest Dharnas at Guru Nanak Dev hospital. The Maharashtra Association of Bonded Resident Doctors and the association of medical interns in the state also joined in the intensifying strike. The association said they will hold a protest march at Azad Maidan in Mumbai this evening.

**VARIOUS/MA/1313 HRS**

**PKM DP-I 16.08.2024**

**NEW-ECI SCHEDULE**

The Election Commission will announce the schedule for assembly elections today. The Commission is expected to declare the poll schedule for assembly

elections in Jammu and Kashmir and Haryana. The poll panel will hold a press conference in New Delhi this afternoon in this regard. Recently, the Commission had visited Jammu and Kashmir and Haryana to review preparation for the assembly polls. Earlier, the Supreme Court had directed the poll body to hold assembly polls in Jammu and Kashmir by September this year while the term of the current 90 member Haryana assembly is going to end on 3rd November 2024. The assembly elections are also due in Maharashtra and Jharkhand. The term of the existing Maharashtra Assembly will end on 26th November this year and in case of Jharkhand the date is 5th January next year.

**<><>DIWAKER/SAKLEN/1328**

**PKM DP-II 16.08.2024**

**AUS-MPOX**

Australian health authorities issued warning over rising mpox infections. The Health authorities in Australia's New South Wales-NSW, asked people to be aware of symptoms of mpox. There have been 93 notifications of mpox in NSW since the start of June. Prior to June, there had been only one confirmed mpox case in the state of 8.4 million people in 2024. NSW Health Executive Director of Health Protection, said in a statement that anyone experiencing symptoms of mpox - even those who have had a vaccine - should make an appointment with a doctor. The World Health Organization on Wednesday declared a global health emergency in response to a severe outbreak of the viral disease in the Democratic Republic of Congo.

**<<>>IANS/MJ/1332 HRS**

**PKM DP-I 16.08.2024**

**PADMA-NOMINATIONS**

The Nominations for the Padma Awards 2025 are on going till 15th of the next month. Interested participants can visit the Rashtriya Puraskar Portal, awards.gov.in, to file their nominations. The Padma Awards are one of the highest civilian honour of the nation. The Awards are given in three categories. The Padma Vibhushan is awarded for exceptional and distinguished service, while Padma Bhushan for distinguished service of higher order and Padma Shri for distinguished service in any field of activity. The Awards are announced every year on the eve of the Republic Day.

**<><>SAKLEN/1350**

**GAURAV EP-I 16.08.2024**

**EVE. NATIONAL FILM AWARDS**

The 70th National Film Awards for the year 2022 were announced in New Delhi today. Rishab Shetty won the Best Actor award for his stupendous

performance in the film Kantara. The Best Actress award was won by Nithya Menen for the Tamil film Thiruchitrambalam and Manasi Parekh for the Gujarati film Kutch Express. The awards were announced by the Chairperson of the Feature Film Jury, Rahul Rawail, Chairperson of the Non-Feature Film Jury, Nila Madhab Panda, and Chairperson of the Best Writing on Cinema Jury, Gangadhar Mudaliar. The Malayalam film Aattam was announced as the Best Feature Film, while Ayena emerged as the Best Non-Feature Film. The Best Director award went to Sooraj Barjatya for his film Uunchai. In the feature film category, the Best Hindi Film award was bagged by Gulmohar. The Haryanvi film Fouja won the Best Lyrics award in the non-feature film category. The Best Male Playback Singer award was given to Arijit Singh, and the Best Female Playback Singer award went to Bombay Jayashri. Several films, including Ponniyin Selvan Part I, KGF 2, Brahmastra, Aparajito, Emuthi Puthi, Kaberi Antardhan, Daman, and Baghi Di Dhee, also received awards.

**<><><>**

**BHUPENDRA/SAKLEN/1538 HRS**

**GAURAV EP-I 16.08.2024**

**PM - ISRO**

Prime Minister Narendra Modi today congratulated the scientists of the Indian Space Research Organisation (ISRO) for the successful launch of the new Satellite Launch Vehicle (SSLV)-D3. In a social media post, Mr. Modi said it is a matter of immense joy that India now has a new launch vehicle. He said the cost-effective SSLV will play an important role in space missions and will also encourage private industry.

**<><>DIPENDRA/1824 HRS**

**PKM DP-I 16.08.2024**

**VP-INDUCTION PROGRAM**

Vice President Jagdeep Dhankhar today attended the Induction Programme of the first batch of Joint Masters, LL.M in IP Law and Management at National Law University in New Delhi. While addressing the students, the Vice President said, India is often referred to as a gold mine of intellectual property due to its rich cultural and historical heritage. He added that the Vedas are prime examples of this intellectual treasure. Mr Dhankar also said that it is extremely worrying that a person holding constitutional position asking Supreme Court to give wings to a narrative aimed at destroying our economy.

**<><>SAKLEN/1246**

**PKM : SAPNA DP-I 16.08.2024**

**REV. ISRO SATELLITE**

The Indian Space Research Organisation successfully launched the Earth Observation Satellite and also SR-O demo sat passenger satellite successfully. This is the 3rd development flight of SSLV and it has proved that India is capable of sending micro mini and nano satellites. All the three stages of the launch vehicle were successful and efficiently executed. Both the satellites have been injected into a 475 km circular orbit and the solar panels have been deployed. They are being tracked by the different ground stations of ISRO. A report:

**V/C-JOY**

***SSLV D-3 took off from the Satish Dhawan space centre, SrihariKota in style, exactly at 9.17 hrs this morning from Satish Dhawan Space Centre. The 34 meter long rocket soared into space piercing the grey skies amidst the whistles and claps of the onlookers at the ISRO Centre and those at the viewing gallery. School children and onlookers were excited to watch the launch. The objective of the mission will be to successfully test the avionic systems and also provide a classic base for futuristic missions of the Indian Space Industry.***

***The payloads of SSLV D3 will provide accurate details for a global navigation satellite system and will send infrared images during day and night for applications like surveillance, disaster monitoring, fire detection, volcanic activities and industrial and power plant disasters. It will also be used for calculation of Ocean surface winds, soil moistures, cryosphere applications over Himalayan region, flood deduction and inland water body detection. The satellite will be active for a period of one year.***

***In his address after the successful launch, Somanath, Chairman, ISRO said that the development of new launch vehicles D-1, D-2 and D-3 have increased the confidence levels of scientists of ISRO to look out for more new avenues in space technology. The Developmental flight which was launched today was developed in a short period of time by a dedicated team of ISRO Scientists.***

**JOY/CHENNAI/MAIL/1053 HRS**